# 6

# తానెవరినని యేసు చెప్పుకున్నాడు?

ఒకసారి నేనొక సభకు హాజరైనాను, ఆనాటి ప్రసంగీకుడు గొప్ప మేధావి, క్రొత్త నిబంధన గ్రంథాన్ని ఆసాంత ఆకళింపు చేసుకున్న వ్యక్తి. ఆనాటి అంశం "యేసు దేవుడైయున్నాడా?" ఈలాంటి కీలక అంశం మీద ఈ భక్తుడేమి చెప్పనైయున్నాడో వినడానికి తండోపతండాలుగా ప్రజానీకం హాజరై ఎంతో ఉత్కంఠతో వేచియున్నారు. ప్రారంభంలోనే సభనుద్దేశించి ఆయనొక మాట అన్నాడు. ఈ ప్రశ్నకు తనవద్దనుండి వారు జవాబుకోరాలంటే ముందుగా యోహాను సువార్తలోని సారాంశాన్ని మనసులోనుండి తీసేసుకోవాలి. ఎందుచేతనంటే యోహాను సువార్త యేసు యొక్క దైవత్వాన్ని గురించి ఎంతో ఖండితంగా స్పష్టం చేస్తుంది కాబట్టి. ఆ తర్వాత క్రొత్త నిబంధన అంతటిలో ఆయన యొక్క దైవత్వాన్ని గురించి చెప్పబడిన ఏ భాగాన్నయినా ప్రక్కకు నెట్టివేయాలి. ఎందుచేతనంటే, ఆది సంఘం నిర్మించినవి, యేసు ప్రభువును ఉద్దేశించకుండ వాళ్ళ సొంత అభిప్రాయాలను ప్రజలపై రుద్దడానికి చేశారు కాబట్టి. తర్వాత సభనుద్దేశించి అతనన్నాడు, మాకైమేము "యేసు దేవుడైయున్నాడా?" అని ప్రత్యేకంగా మనసుల్లో ప్రశ్నించుకోవాలని యిక ప్రసంగీకుడు చెప్పాడు, ప్రసంగీకుడు ఒకే ఒక తీర్మానానికి రాగలడు. అంతా వ్యతిరేక విధానమైన ఆలోచనతో ఆరంభిస్తూ ఆయా ఋజువులను ప్రక్కకు నెట్టి పారవేసి, అన్ని వ్యతిరేకమైన జవాబులనే సహజంగా వెతుకుచున్నాడు.

నజరేతు యేసు యొక్క జీవితంతో ముడిపడియున్న చారిత్రాత్మక వాస్తవాలు ఆయనకై ఆయనే వ్యక్తిగతంగ బయలుపరచుకున్నవై యున్నవి: ఆయన తానెవరినని చెప్పుకున్నాడు? ఆయన తానేమైయున్నాడో, కాదో అనేది వేరే ప్రశ్న. ఎంతోమంది ఈ విషయంలో దారి మళ్ళించేవారు లేకపోలేదు. ఆయన ఇశ్రాయేలీయుల మెస్సీయ కాదని, దేవుని కుమారుడు కానే కాదని శరీరంతోవున్న దేవుడు కానేకాదని వారి వాదన. ఈ మధ్య కాలంలో కూడ ప్రజలు ఒప్పుకొనినవి యివే కాదు యింకా చాలా చాలా ఉన్నాయి. వేరువేరుగా ఉన్నాయి కూడ. యేసు తనకైతానూ వీటన్నిటి గురించి ప్రస్తావించలేదు, చెప్పుకోలేదు. అలాంటప్పుడు మీరడగవచ్చు సువార్తల్లో చెప్పబడినవి మరి ఎక్కడనుండి వచ్చాయి అని? దీనికంతటికి మనకు జవాబేమి యివ్వబడిందంటే, ఈ ఉద్దేశాన్ని తరువాత సంఘం *నమ్మిన* విషయాలే అప్పుడు సువార్తల్లో వ్రాయబడినవే అంటే యేసు తనకై తాను ఈ విషయాలన్నీ తనే అన్నాడు అన్నట్టు వారు నిరూపిస్తున్నారు. యింకో మాటలో చెప్పాలంటే, ఈ విమర్శకులు అనేదేమంటే, యేసు ఈ పనులన్నిటిలో అనేకం చేయలేదని అలా చేశానని ఆయన సువార్త భాగాల్లో చెప్పటం లేదని కూడ. ఆ తర్వాత క్రైస్తవ లోకం ఆయనను ఏమని కనబరుస్తున్నదో ఆ వ్యక్తిని మాత్రం కాదని యేసు వాదించడంలేదు.

యేసును గురించి మనం తెలుసుకోవలసిన సమాచారమంతటికి ఆధారం సువార్తల్లో చూడగలం. ఆ వివరాలు కాదని నెట్టివేసేవారు యేసును గురించి మనం తెలుసుకునేదేమిలేదంటూ ముగిస్తున్నారు. ఈలాంటి సందర్భాలు యేసును గూర్చిన వివిధ అభిప్రాయాలకు దారి దీస్తున్నారు. అనువాదకులు సామాన్యంగా చేసేదేమంటే, యేసు అంటే

ఏమిటో అన్న విషయాన్ని వారి మనసులో ముందుగానే కలిగియుంటారు, యిక సువార్తల బోధపట్ల వారు మనసుంచక ప్రక్కకు నెట్టి వేస్తారు. ఎందుకంటె, ముందుగానే వారివారి భావాలు వారి మనసుల్లో చిత్రీకరింపబడియున్నవి కాబట్టి. ఈ రోజున "జీజస్ సెమినార్" వారి పద్ధతికూడ అంతే యున్నది. ఆ సభ్యుల ప్రాముఖ్యమైన ఉద్దేశమేమంటే యేసును సంఘ విశ్వాసానికి అంటే ఆయనను సంఘం ఏమనుకుంటుందో ఆ నమ్మకాలనుండి "యేసును విడిపించాలని,"[1] చివరకు పరిస్థితులు ఎలావుంటాయంటే క్రొత్త నిబంధన విశదీకరిస్తున్న "యేసుకు" విభిన్నంగా మరొక యేసును సృష్టిసున్నారు ఈ సెమినార్‌వారు.

ప్రజలు దేనినైతే నమ్మియున్నారు దానిని బలపరచే రుజువులవైపు మక్కువ చూపుతారు. మనమందరం మన ముందు ఆలోచనలను కలిగియున్నాం, మరియు ఆ ముందు ఆలోచనలను బట్టి రుజువులను అంగీకరించడం, లేక త్రోసివేయడం జరుగుతుంది. కొందరైతే సంపూర్ణంగా నిష్పాక్షికంగా ఉండడం అసాధ్యం అంటారు. మనకందరికి కూడ మన స్వంత మనోభావాలను కలిగియున్నాం. మరి విశేషముగా యేసుని గుర్తింపును గూర్చి, మనం "ముందు ఆలోచించకుండా ఉండలేం" గనుక మనం ముందుగా ఆలోచించినప్పుడు యథార్థంగా ఆలోచించాలి. మన రుజువులలో ఏ విధమైన సమస్యలు లేవని మరియు సంపూర్ణ నిష్పాక్షికంగానే ఉన్నామని చెప్పుటకంటే సరిగా ఆలోచించడం ప్రాముఖ్యం.

ఇంతకుముందు నేను చెప్పినట్లు, యేసును గురించి ఈ సువార్తల్లోని వాస్తవాలను ఋజువులను ఏదో విశ్వాసం మీద ఆధారపడి నేను అంగీకరించడం కంటే, చారిత్రాత్మక ఆధారాలనుబట్టి నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. ఎవరన్నా యింకా వ్యతిరేకంగా ఆలోచిస్తున్నట్టయితే అది ఎందుకో అన్న ఋజువులు మాత్రం తప్పక ప్రస్తావించాలి సుమా. ఈ సువార్త వాస్తవాలన్ని ముమ్మాటికి చారిత్రాత్మక సత్యాలని సువార్తలు మరీ మరీ స్పష్టం చేస్తున్నాయి. అలాంటప్పుడు సువార్తలు యేసు ఎవరో అన్న వాస్తవాలు ఎలుగెత్తి చాటుతుంటే కాదని మన మెందుకు గళమెత్తాలి? మనం ఆ వాస్తవాలను నమ్ముతామా, నమ్మడం లేదా అన్న సంగతి మరో విషయం. అది కాదు చర్చనీయాంశం. యిక్కడ చారిత్రాత్మక సత్యాలు, వాస్తవాలు ఆత్మీయ వాదనలను కాదంటున్నాయా అన్న సంగతి ఈ సందర్భంలో అవసరం లేదు కూడ. అందరు అసలైన ఋజువులు వాటికై అవే విషయాలను స్పష్టం చేయడానికి మనం త్రోవకలిగిద్దాం.

ఉదాహరణకు, లూకా సువార్త రచయిత లూకా మానసికంగ గ్రాహ్యం చేసుకోగల చరిత్రకారుడు మరియు అతడింకా ఎంత వివేకవంతుడంటే తనకు లభించినంత సమాచారాన్ని బాగా గ్రాహ్యంచేసుకొని యితరుల ప్రయోజనార్థం, అంటే థెయొఫిలా, అన్న పేరున్న వ్యక్తిలాంటి వానికి అందిస్తున్నాడు. అతని ప్రారంభ పలుకులు ఎలావున్నాయో చూద్దాం:

> ఘనతవహించిన థెయొఫిలా, ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:1-4; ESV).

వెనువెంటనే ఒక చారిత్రాత్మక సత్యాన్ని వెదకి చూపడానికి లూకా పూనుకొంటున్నారు: "యూదయ దేశపు రాజైన హేరోదు దినములలో …" (5 వచనం). లూకా 3:1, 2లో మనకందించిన చారిత్రాత్మక సందర్భాన్ని గుర్తిద్దాం. "అనగనగా నొకసారి" అంటూ ప్రారంభించబడడం లేదు.

లూకా సువార్తకు వ్రాయబడిన ప్రారంభ వాక్కులు శతవిధాల ఎంతో భావగర్భితంగా ఉన్నాయి, ఆ ఘనత రచయిత లూకాకు చెందుతుంది. యేసు యొక్క కథను వ్రాయడంలో అనేకుల "ప్రయాసను" గురించి ఆయనకు గొప్ప అనుభవమున్నది. తన రచనల వివరాలు ఎంతో "క్రమమైన" రీతిగా ఉండాలనే, విమర్శలకు తావులేకుండ ఉండాలనే ఉద్దేశంతో ముందుగానే అన్ని వివరాలన్ని ఆసాంతం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వ్రాయడం ప్రారంభించాడు. (బహుశ అతడు యితర రచయితలు "సరైన క్రమం" పాటించని వారని అతడు భావించాడా? ఆ సంగతి మనకు తెలియదు. ఎవరిని గురించి భావించాడో వారెవరోకూడ తెలియదు; వాస్తవానికి వీరు, మత్తయి, మార్కు, యోహానులు కాదు. లూకా రచనలోని సమాచారం మత్తయి, మార్కు వివరాలతో సమాంతరంగా ఉంది. అనేక అంచనాల ప్రకారం అప్పటికి యోహాను సువార్త వ్రాయబడలేదు. గనుక వారు మత్తయి, మార్కు, యోహానులు కారు.) అంతే కాదు ఆ విషయాలను తాను కళ్ళారా చూచినవాణ్ణి కాదని లూకా ఒప్పుకుంటున్నాడు. కాని వాస్తవానికి అతడు మాత్రం ఆయా వ్యక్తులతోమాట్లాడినాడు. అతడింకా, తను వ్రాసిన నమోదుచేసిన సంఘటనలు, సందర్భాలు, "ఆరంభమునుండి కన్నులార చూచి వాక్య సేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము …" (లూకా 1:2) అన్నాడు. లూకా తను వ్రాసిన ఉద్దేశమేమని చెబుతున్నాడో దాని పట్ల మనం మనసుంచుదాం: "… *నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని* నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని" (లూకా 1:4; నొక్కి చెప్పింది నాది). ఈ థెయొఫిలా అనే వ్యక్తి క్రైస్తవుడో క్రైస్తవుడుకాదో అన్న సంగతి మాత్రం మనకు తెలియదు. బహుశ క్రైస్తవ్యం గురించిన కొంత పరిజ్ఞానం అతడు కలిగియుండవచ్చు. కాని ఏదో ఒక రకంగా అది అంత సరిపోదను కుంటున్నాడు లూకా. అదంతగా పట్టించుకునే అవసరం లేదు అంటున్నాడు. థెయొఫిలాకు అసలైన వాస్తవాలు తెలియజేయాలని అనుకున్నాడు. అసలేం *జరిగిందో* తెలియజేయాలని లూకా ఉద్దేశించాడు (అపొస్తలుల కార్యములు 1:1 చూడు). యిక ఎవరైనాసరే ప్రశ్నించేవారుంటే, వారు లూకా అన్ని అబద్ధాలు చెబుతున్నాడన్నా లేదా పొరపాటుపడ్డాడేమో అనుటకు రుజువులు చూపవలసివుంది.

ఒకవేళ మిగతా సువార్త గ్రంథకర్తలనుద్దేశించికూడ అదే వ్యాఖ్యానం చేసియుండవచ్చు. యిక్కడ లూకాకు వారికి మధ్యగల ఒక తేడా అంటే లూకా చారిత్రాత్మకంగావున్న తన ఉద్దేశాలను స్పష్టంగా వ్యక్తం చేసినాడు వారైతే చేయలేదు. వారిలో ఎవరూకూడ యేసు కథను చారిత్రాత్మక పంథాలో చెప్పలేదు, ఆది సంఘం వారు ఏది చెబితే దానినంగీకరించింది అంటే యేసు ఎవరో ఆయన చేసిన కార్యమేమిటో అన్న సంగతులు. ఈ రెండువేళ సంవత్సరాలు క్రైస్తవ లోకం యొక్క నిఖరమైన నిండైన విశ్వాసాన్ని మనం త్రోసివేస్తూ మాకు కావలసిందెల్లా బాహ్యాపరమైన ఋజువులే అంటూ పట్టుబడితే, మనం అందించిన ఈ సంగతులన్నింటికి ప్రత్యక్ష సాక్షులై, దాదాపు అదే సమకాలీన కాలంలో జీవించిన సువార్త రచయితలు అందించిన

వివరాలను కాదన్నట్టే అవుతుంది.

### యూదుల రాజు మరియు నిజ ఇశ్రాయేలీయుల ప్రతినిధి

యేసు తానేమైయున్నాడో అంటూ చెప్పుకొనే వాదనలు నోటి మాటైనవి కావు, కాని ఆయన తనను గురించి పాత నిబంధనలోని ఆయా వాగ్దానాలను తనపట్ల ఋజువు చేసుకోడానికి అన్నట్లు ఆయన చేసిన కార్యకలాపాలవలన తన సభ్యతను కనబర్చినాడు. ఇవన్ని ఒక మాటలో చెప్పాలంటే "ఉపమాన సన్నివేశాల" వలననే అని మనం నిర్ధారించవచ్చు.

ఉదాహరణకు, మార్కు 3:13-19లో యేసు తన పన్నెండుమంది అపొస్తలులను నియామకం చేసుకోవడం గురించిన వివరాలు నమోదు చేయబడినవి (మార్కు 3 అధ్యాయంలో వారలా పిలువ బడినప్పటికి). యేసు తన అంతరంగిక బృందమైన పన్నెండు మంది అనుచరులతోను, మరికొందరు వ్యక్తులతోను పరిచర్యలో నిమగ్నమైయున్నాడు. ఆయన తన బహిరంగ పరిచర్యలోని సమయమంతటిని వారికి బోధలు చేస్తూ తర్ఫీదు నిస్తూ చివరకు తాను వారితో ఉండనప్పుడు, తన తదనంతరం వారెలా నాయకత్వాన్ని వహించి కొనసాగించాలో అన్న విషయాలు కూడ వారికి వివరిస్తూ వారిని సంసిద్ధులుగా చేశారు. ఆయన ఈ *పన్నెండు*మందిని ఎలా నియామకం చేశాడో అన్న విషయాన్ని గురించి ఎప్పుడైనా ఆశ్చర్యపడినారా? పదిమంది పన్నెండుమంది సరే యింకా ఎక్కువ మంది అయితేనేం? అపొస్తలుల కార్యములు 1:15-26 యిలా చెబుతుంది, యేసు ఆరోహణమైన తర్వాత మిగిలిపోయిన ఆయన శిష్యులు (దాదాపు వారి సంఖ్య 120) తన అపొస్తలత్వం యొక్క నిర్వహణ ఆధిక్యతను కాలరాచిన యూదాకు బదులు మత్తయి అనే అతణ్ణి ఎంపిక చేసుకున్నారు. సరే ఆ "పన్నెండు" అనే సంఖ్య మాత్రం చెక్కు చెదరకుండ అలాగేవుంది. ఏదిఏలాగైన ఆ మొదటి పన్నెండు నెమ్మది అంతరించడానికి మొదలైంది (ఇది అపొస్తలుల కార్యములు 12:1, 2లో నమోదైయున్నది, యాకోబు మరణం తోనే). కాని యూదాకు బదులుగా ఎన్నుకున్నట్లు తర్వాత మరెవరిని ఎన్నుకోలేదు. ఈ పన్నెండు అనబడిన సంఖ్య ఎంతో ప్రాముఖ్యమైనదిగా బాసిల్లుతొంది.

యేసు తన పన్నెండు మందిని నియామకం చేసుకోవడం వారు నూతన దేవుని ప్రజలను నడిపించడానికే (ఆ తర్వాత అది సంఘం అని పిలువబడింది) అంటే, ఇశ్రాయేలీయుల మూలపురుషులు (యాకోబు యొక్క పన్నెండుమంది కుమారులు) ఒక్కొక్క గోత్రానికి ఒక మూలపురుషుడుగా నడిచినవారు. యేసు కూడ "ఇశ్రాయేలును పునరుద్ధరించు" వాడన్నట్లుగా గుర్తింపు పొందినాడు, అందుకాయన పన్నెండుమంది సభ్యుల అధికార గణాన్ని నియమించుకునే అవసరం వచ్చింది. (దీన్ని రూఢిపరచే వివరణకు ప్రకటన 21:12-14 చూడండి. ప్రకటన గ్రంథమంతటిలో ఈ "పన్నెండు" అనే సంఖ్య యింకా దానికి సంబంధించిన గుణాంకాలు ఎంత భావగర్భితంగా వాడబడిందో గమనిద్దాం.)

ఒకవేళ యేసే గనుక ఈ పన్నెండు మందిని ఇశ్రాయేలీయుల మీద నాయకులుగా నియామకం చేసియున్నట్టయితే, యిక ఆయనే ఇశ్రాయలీయుల క్రొత్త రాజైయుండేవాడు. ఇది సూచన ప్రాయంగా జరిగింది దానికిగల ఋజువు ఆయన గతంలో యెరూషలేములో ఎలా ప్రవేశించాడో చూడడంద్వారా మాత్రమే కనుగొనగలం. మత్తయి 21:1-5వరకు చూచినట్టయితే ఆయన ఆ పట్టణంలో గాడిద మీద స్వారీ చేస్తూ ప్రవేశించిన విధానం గ్రహించగలం. ఒక

రాజైనవాడు తన రాజధానిలో సహజంగా ప్రవేశించే విధానమిదేనా! యేసు ఏం చేస్తున్నాడు? ఎందుకు? యేసు గాడిద మీద (భారావాహనమెక్కి) యెరూషలేం పట్టణంలోనికి ప్రవేశించే ఘట్టాన్ని మత్తయి ఎంతో వివరణాత్మకంగా పనిగట్టుకొని వివరిస్తున్నాడో చూచినట్టయితే యిదే ఏదో సాదా పొరపాటుగా వివరించబడ్డ వివరణ కానేకాదు. యిక్కడ మనం జెకర్యా 9:9లో చూసినట్టయితే దీనికి గల కారణం అర్థమవుతుంది:

> సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి;
> యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి;
> నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై,
> గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడు.

యేసు ఆ పరిశుద్ధ పట్టణంలోకి చేరుకోవడమంటే అది రాబోవు ఇశ్రాయేలు రాజును గూర్చిన ప్రవచనం సర్వ విధాల నెరవేరినట్లని గ్రహించాలి. ఆ పట్టణంలో ప్రవేశించడం ద్వారా యేసు తానే రాజునని నిరూపించుకున్నాడు.

యేసు ఎప్పుడైనా తాను రాజునని ఇశ్రాయేలు రాజ్య ప్రతినిధిని అంటూ తనను గూర్చిన వివరణను రూఢిపరచుకున్నాడా? మార్కు 10:42–45:

> యేసు వారిని తనయొద్దకు పిలిచి వారితో ఇట్లనెను – అన్యజనులలో అధికారులని యెంచబడినవారు వారిమీద ప్రభుత్వము చేయుదురు; వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురని మీకు తెలియును. మీలో అలాగుండకూడదు. మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరినయెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరినయెడల, వాడు అందరికి దాసుడై యుండవలెను. మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను.

ఆ చివరి వాక్యమును మనం గమనించినట్టయితే యేసు తానొక "బాధపడుచున్న సేవకుడు" అని గ్రహించునట్టు సూచిస్తున్నాయి (ఎవరైతే యితరులకు తన ప్రాణాన్ని వారి క్షమాపణార్థం యిస్తారో వారు) ఇది "సేవకుని సంకీర్తన" అనబడిన యెషయా 42:1–4 మరియు 52:13–53:12లో యివ్వబడినది. మరియు యెషయా 49:3 చూడు: "ఇశ్రాయేలూ, నీవు నా సేవకుడవు నీలో నన్ను మహిమపరచుకొనెదను అని ఆయన నాతో చెప్పెను." ఈ వచనంలో "సేవకుడు" అనే పదం ఆ దేశానికే ప్రతీకగా నిలుస్తుంది. మార్కు 10:45లో యేసు ఆ పాత్రను తానే వహించినాడు. ఆయన ఇశ్రాయేలు రాజు మాత్రమే కాదు, నిజమైన ఇశ్రాయేలుకు ప్రతినిధినని కూడ వాదిస్తున్నారు.

## మెస్సీయ

ఇంతకుముందు ప్రస్తావించిన రీతిగా "మెస్సీయ" అనే పదం హెబ్రీ పదం, దీనికి "అభిషేకించబడినవాడు" అని అర్థం. పాత నిబంధన కాలంలో రాజులు, ప్రవక్తలు, న్యాయాధిపతులు దేవుని సేవకోసం సేవలందించుటకు అభిషేకించబడేవారు. ఇదేవిధంగా, ఇశ్రాయేలును వారి పాపాలనుండి విమోచించు గొప్ప మెస్సీయ త్వరలో రాబోవుచున్నాడు అన్న నమ్మిక అందరిలో తలెత్తింది. ఈలాంటి నమ్మికకు ఆధారాలు 2 సమూయేలు 7వ

అధ్యాయంలో కనిపిస్తాయి. అదేమంటే, దావీదు దేవునికొక ఆలయాన్ని నిర్మించాలి అనే కోరిక కలిగియున్నాడు. అయితే దేవుడు నాతాను అనే ప్రవక్తను దావీదు నొద్దకు పంపాడు. అతడు మనకొక ఆలయం కట్టనవసరం లేనేలేదని ఆయన కట్టమని కూడ అడుగలేదని వర్తమానికుని ద్వారా దేవుడు వర్తమానం పంపినాడు. దావీదు తనకు ఆలయం కట్టడం కంటె తానే దావీదుకు గృహాన్ని కడతానని దేవుడు అన్నాడు. యిక్కడ నివాసం గురించి దేవుడు మాట్లాడ్డంలేదు గాని, అతని వంశావళినే, అతని సంతతినే నిర్మిస్తానని, ఆశీర్వదిస్తానన్నాడు. (మనం ఇంగ్లీషులో "హౌస్ ఆఫ్ విండ్‌సర్" అని అంటుంటాం, అంటే రాజుల వంశావళులు అని అర్థం.) ఆ ప్రజలు ఇశ్రాయేలు రాజ్యసింహాసనాన్ని శాశ్వతంగా అధిష్టిస్తారు. అది దావీదు "సంతతి" ప్రారంభంనుండే సుమా! ఆ సంతతి రానురాను కొంతకాలానికి దావీదు కుమారునిగా పిలువబడటం మాత్రంకాక, దేవుని కుమారునిగా కూడ గుర్తింపబడినాడు. దేవుడిలా అన్నాడు, "... అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను; నేనతనికి తండ్రినై యుందును. అతడు నాకు కమారుడై యుండును" (2 సమూయేలు 7:13, 14ఎ). బహుశ ఈ మాటలు దావీదు తదనంతరం సింహాసనం ఎక్కవలసిన అతని వారసుడు సొలొమోను గురించి అన్న మాటలుగా గోచరమవుతాయి. కాని తర్వాతనుండి, దేవుడు "శాశ్వతం" అన్న భావాన్ని తన హృదయవాంఛను వ్యక్తం చేస్తూనేవున్నాడు. యిక్కడ చేయబడిన వాగ్దానాలు సొలొమోను పరిపాలనా సమయంలో నెరవేర్చబడలేదు. ఆ మాటలు "ఎవరినో" ఉద్దేశించి చెప్పబడినవని భావించబడింది. "ఈ ఎవరిని గురించో" అన్న వ్యక్తి మరెవరో కాదు రాబోవుచున్న ఇశ్రాయేలీయుల మెస్సీయ మాత్రమే సుమా! ఇశ్రాయేలీయులు అంధకారమైన దినాల్లో, విమోచకుడొకడు వస్తాడు అన్న ఎదురు చూపులు, ప్రజల్లో గొప్ప నిరీక్షణను రేకెత్తించాయి. అదేమంటే, దేవుడు తన ప్రజలను విడిపించడానికి తన యొక్క "అభిషిక్తుడైన ఒకర్ని" పంపిస్తాడు అని.

యిక్కడ యేసును ఎలా గుర్తించగలం? ముందుగా ఒక విషయాన్ని గుర్తుంచుకోండి, క్రొత్త నిబంధనంతటిలో యేసును "యేసు క్రీస్తు" అని తరచుగా పిలిచారు. "క్రీస్తు" అనేది గ్రీకు పదమైన *christos* అనే పదంనుండి వచ్చింది, అది "మెస్సీయ" అభిషేకించబడినవాడు ("anointed one") అనే గ్రీకు పదానికి సరిపోతుంది. క్రొత్త నిబంధన రచయితలు యేసును గూర్చి ప్రస్తావించేటప్పుడు "యేసు క్రీస్తు" అన్నారు. వారు అలా అన్నప్పుడు ఆయన మొదటి పేరు చివరి పేరును ప్రస్తావించడం లేదు. ఆయన పేరు యేసు, మరియు ఆయన ఇశ్రాయేలీయులు ఎంతగానో ఎదురు చూస్తూ వేచియున్న మెస్సీయ.

ఒకానొక ప్రాముఖ్యమైన సందర్భంలో మత్తయి 16:13-17 వాక్య భాగంలో యేసు తన శిష్యులకు, ప్రజలు తనను ఎవరు అని అనుకుంటున్నారు అంటూ ఒక ప్రశ్నావళిని విసిరాడు. "కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను అని, లేదా కొందరు ఏలీయా, మరికొందరు యిర్మీయా అనియు లేదా ప్రవక్తలలో ఎవరో ఒకడనియు" వారు జవాబిచ్చారు. ఈ మాటల్లో ఏది కూడ ఆయనను కించపరచే గుర్తింపుగా లేదు. ఎందుచేతనంటే, గలిలయలో యేసు చేసిన పరిచర్యతో ఆయనకు లభించిన గౌరవ ప్రతిష్ఠలకు యివి అద్దంపడుతున్నాయి అంతే. ఆ మాటలు సంపూర్ణ సత్యం కాదు, అందుచేత యేసు వారిని కొంత గట్టిగా అడగవలసి వచ్చింది: "మరి నేనెవరనని మీరనుకొంటున్నారు?" (నొక్కి చెప్పింది నాది.) ఆయన కొంత కాలం వారితో ఉన్న తరువాత, చివరకు వారంతా ఏ నిశ్చయానికి వచ్చారు? వాస్తవానికి

ప్రజలు ఆయనను గురించి సహజంగా ఏమనుకుంటున్నారో ముఖ్యమైనప్పటికి, అపొస్తలులు ఏమనుకుంటున్నారో సంపూర్ణంగా ముఖ్యమైనది. ఆ గుంపు అంతటికి పేతురు మాట్లాడి నాడు: "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు." ఔను వాస్తవంగా పన్నెండుమంది ముక్తకంఠంగా యేసు ఇశ్రాయేలీయుల కళ్ళల్లో ఒత్తులుపెట్టుకొని ఎదురు చూస్తున్న మెస్సీయ అంటూ నిశ్చయంగా నిగ్గు తేల్చారు. యేసు వెంటనే జవాబిచ్చాడు, "సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలపరచెనే కాని నరులు నీకు బయలుపరచలేదు." యిక్కడ గమనించండి, యేసు ఏమైయున్నాడో అన్నదానికి పేతురు అన్న మాటలకు యేసు వంతపలికినాడు; ఔను దావీదుతో దేవుడు చేసిన ఒడంబడిక వాగ్దానమును తన పట్ల నిరూపించుకొన్నట్లు "నా తండ్రి" అన్నట్టు జరిగింది.

ఇదెంత ముఖ్యమైనదో అదే విధానంలో మరొక సందర్భంలో జరిగింది, యూదుల అధికారులు యేసును "నీవు క్రీస్తువా (మెస్సీయ)" అని ప్రశ్నించి నిలదీశారు. ఈ విషయం మూడు సమాంతర సువార్తలు ఏదో (యిసుమంత తేడాతో) వ్రాసినా దీన్ని నొక్కి వక్కానించారు (మత్తయి 26:63, 64; మార్కు 14:61, 62; లూకా 22:67-71). మత్తయి సువార్తలో, యేసు యిచ్చిన ఉత్తరమేమంటె "నీకు నీవే యిలా అంటున్నావా?" అన్నాడు. మార్కు సువార్తలో, "నేనే" అన్నాడు, లూకాలో "ఔను నేనే" అన్నాడు. ఈ మూడు జవాబులు అన్ని ఒకటే అని మనకు అనిపించకపోవచ్చు, కానీ ఈ ప్రతి సందర్భంలో యూదుల అధికారులు యేసు అనుకూలమైనవిధంగా జవాబు చెప్పునట్లు తీసుకొన్నారు. యిక్కడ తేడాలకుగల కారణమేమంటే ఆయన అరామిక్ భాషలో మాట్లాడ్డం ద్వారానే సుమా; ప్రతి ఒక్క సువార్త గ్రంథకర్త ఈ మాటల్ని గ్రీకు భాషలో విశదీకరించియున్నారు. యిక్కడ ఒకే వాక్యాన్ని మనం గ్రహించాలి. యేసు తానేమైయున్నాడో అన్న సంగతి ఆయనకు తెలియదు అని అనుకోవద్దు, కాని వారివారి మనస్సుల్లో వేరువేరు జవాబు కలిగియున్నారు, ఆయన వాస్తవం చెప్పినా నమ్మేవారిగా లేరు కాబట్టి. ఆయన జవాబివ్వడం అంతసూటిగా స్పష్టంగా యివ్వలేదు వారి ప్రశ్న అసలేమైయుంది, దాని ఆంతర్యమేమని గమనిస్తే వారన్నది "నీవు మేమంతా ఎదురు చూస్తున్న ఆ రాజకీయ సైనిక విమోచకుడవేనా?" అని, కాని యేసు తాను వాగ్దానమివ్వబడిన ఒకవానిగా వాదిస్తున్నాడు, అది అంతా వేరే పంథాలోవున్నది; ఆయన తన ప్రజలను వారి బద్ధ శత్రువైన - పాపాలనుండి విడిపిస్తాడు అంతే గాని దాన్ని నెరవేర్చడానికి రాజకీయ సైనిక శక్తి సన్నాహాలు కాదు.

మెస్సీయ అన్నదానికి మరొక రూఢి లూకా 4:16-21లో ఉన్నది. తన స్వగ్రామమైన నజరేతులోని సునగోగులో యేసువున్నాడు. ఆ సమయంలో ప్రవక్త గ్రంథంనుండి ఒక భాగాన్ని చదవవలసి వచ్చినప్పుడు యేసు నిల్చుంన్నాడు. అప్పుడు యెషయా గ్రంథపు చుట్ట ఆయన చేతికి అందించబడింది. ఆయన గ్రంథపు చుట్టను తెరిచి చదవడం ప్రారంభించాడు,

> ప్రభువగు యెహోవా ఆత్మ నామీదికి వచ్చియున్నది
> దీనులకు సువర్తమానము ప్రకటించుటకు
> యెహోవా నన్ను అభిషేకించెను
> నలిగిన హృదయయంగలవారిని దృఢపరచుటకును
> చెరలోనున్నవారికి విడుదలను
> బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును

> యెహోవా హితవత్సరమును మన దేవుని
> ప్రతిదండన దినమును ప్రకటించుటకును ... (యెషయా 61:1, 2ఎ).

ఈ భాగాన్ని రాబోవు మెస్సీయ యుగానికి చెందిన ప్రవచనం అని యూదులు అంగీకరిస్తారు. తరువాత రాను రాను దాని తీరు ఎలా మారిపోయిందో: “సమాజమందిరములో నున్నవారందరు ఆయనను తేరిచూడగా, ఆయన – నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను” (లూకా 4:21). యింకోవిధంగా చెప్పాలంటే ఈ మెస్సీయా యుగం తనతోనే ప్రారంభమయిందని, ముందుగా ప్రవచింపబడిన వ్యక్తి తానేననియు ప్రభువైన దేవుని ఆత్మ తన మీదవున్నదని, బీదలకు మంచివార్తను ప్రకటించుట ఆయన పనియైయున్నదని తెల్పినాడు.

## మనుష్య కుమారుడు

వాస్తవానికి ఆయన తానే మెస్సీయనని స్పష్టంగా ఎరిగియున్నప్పటికి యేసు తాను మెస్సీయానని గొప్ప పొగడ్తలతో చెప్పుకోవడం యింతవరకు ఈ పాఠంలో మనం ఎక్కడ ప్రస్తావించలేదు. సువార్తల్లో చెప్పబడిన రీతిగా మనం గమనించినట్టయితే యేసు తాను “మనుష్య కుమారుడనని” పిలిపించుకోవడానికి యిష్టపడుచున్నట్టున్నది. ఈ నామము కొంత సందిగ్ధ అర్థంగా నిలుస్తుంది. ఒక వ్యక్తి గురించి మాట్లాడుతూ “ఫలాని వారు కమారుడు” అని చెప్పడం హెబ్రీయుల విధానం. అంటే ఆ వ్యక్తి యొక్క స్వభావాన్ని తెలియపర్చడాని కోసం. ఉదాహరణకు యూదా ఇస్కరియోతు “నాశన పుత్రుడు” అని పిలవబడడం (యోహాను 17:12) ఎందుచేతనంటే, అతడు యేసును పట్టించడంలో ప్రధాన పాత్ర వహించినవాడని నిందించడానికి. అదేమాదిరిగా అపొస్తలుడైన పౌలు యొక్క సహచారియైన బర్నబాను పేరుకు “హెచ్చరిక పుత్రుడు” అని (అపొస్తలుల కార్యములు 4:36) అర్థం. ఎందుచేతనంటే, అతడు పౌలును ప్రోత్సాహపరచినాడు, యితరులను సైతం ప్రోత్సాపరచినాడు. కాబట్టి “మనుష్య కుమారుడు” అంటే మనిషివంటి వాడు అని, లేదా ఒక వ్యక్తి అని అర్థం. అంతటితో మనం ముగించవచ్చు కాని, దానియేలు 7:13, 14 ప్రకారం మనం దాన్ని అంతటితో వదిలిపెట్ట వద్దని తెలుసుకుంటున్నాం. దానియేలు తాను కలలో చూచిన “ఒక మనుష్య కుమారుని” గూర్చిన దర్శన సందర్భాన్ని వ్యక్తం చేస్తున్నాడు:

> “సకల జనులును రాష్ట్రములును ఆ యా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు.”

“మనుష్య కుమారుడు” అనగా “జీవించే మానవుడు కాడు.” అందువల్ల, యూదులు “మనుష్య కుమారుడు” అనేది మెస్సీయకు ఇవ్వబడిన మరొక నామకరణం అని భావిస్తారు. యేసు ప్రభువు అనేకసార్లు “మనుష్య కుమారుడు” అని చెప్పుకున్న మాటలు ప్రజలను ఆశ్చర్యపరిచాయి, దాని అర్థం ఏమిటో, వారికి గ్రాహ్యం కాలేదు. యేసు ప్రభువు కూడ అదే కావాలని కోరుకున్నాడు. ఈ యొక్క నామకరణం మెస్సీయత్వమును ఒకరు వాదించకుండ అర్థం చెప్పడానికి యివ్వ బడిందని భావిస్తున్నారు.

"నేను మెస్సీయను" అని ఆయన ఎందుకు చెప్పుకోలేదు? ఈ విషయంలో ఆయనకు బలమైన కారణం ఉంది, మొదటి శతాబ్ద యూదులు ఈ మెస్సీయ అనేవాడు ఎలా ఉంటాడో అని అనేక ఆలోచనలు కల్పించుకున్నారు. వారి ఆలోచనకు కారణం ఏమిటంటే ఆయన ఒక మిలిటరీ నాయకుడు, రోమా సమ్రాజ్యాన్ని కూలద్రోసి ఇశ్రాయేలు అధికారాన్ని పుణరుద్ధరింపచేసేవాడని. మహా యుద్ధశాలియైన రాజు "దావీదు యొక్క కుమారుడని" వారు ఖచ్చితంగా నమ్ముతున్నారు. యేసు ప్రభువు తన గురించి, మెస్సీయకు సంబంధించిన పదజాలాన్ని బహిరంగంగా వాడియుంటె లేక ఇతరులు కూడ అదేవిధంగా మాట్లాడాలని వారిని ఎంతో ప్రోత్సహించియుంటె ఆ సమయంలో రాజకీయ పరిణామాలు ఎంతో భయంకరంగా ఉండేవి. ఈ దృశ్యాలన్నిటిని, పరిస్థితులన్నిటిని ఆయన అధికమించడానికి ఈ పనిచేశాడు. ఆ దినాలలో ఎంతో వొత్తిడికి, నిశ్శయస్థితికి గురైన వారు ఎవరైతే మెస్సీయ అని వాదిస్తారో వారినే అనుచరించాలని ఎంతో ఎదురుచూస్తున్నారు, అయితే యేసుకు యిలాంటి విప్లవం లేవదీయటానికి యిష్టంలేదు. ఆయన సేవ దీక్షకూడ అదికాదు. మరియు ఆయన శిష్యులు సహితం ఇలాంటి పదజలాన్ని పూర్తిగా గ్రహ్యం చేసుకునేంతవరకు వాడకూడదని భావించాడు మత్తయి 16:20, 21లో పేతురు యేసును మెస్సీయగా గుర్తించినప్పటినుండి, గట్టిగా హెచ్చరించాడు, "అటుపిమ్మట తాను క్రీస్తు అని యెవనితోను చెప్పవద్దని ఆయన తన శిష్యులకు ఖండితముగా" ఆజ్ఞాపించాడు ఎందుకు? ఎందుకంటె, మెస్సీయ ఎలాంటివాడో ఏ విధంగా రాబోవుచున్నాడో ఎవరికి *అర్థం* కాలేదు కాబట్టి. తర్వాత మనం ఈ విధంగా చదువుకున్నాము, యేసు "అప్పటినుండి తాను యెరూషలేమునకు వెళ్లి పెద్దలచేతను ప్రధాన యాజకులచేతను శాస్త్రులచేతను అనేక హింసలు పొంది, చంపబడి, మూడవదినమున లేచుట అగత్యమని" తన శిష్యులకు తెలియజేయుటను చదువుచున్నాము. అందువలన ఆయన మెస్సీయ అని పిలుపించుకోవడానికి ఇష్టపడడం లేదు. మెస్సీయ అనువాడు శ్రమపొందవలసినవాడు అని ఆయన జయించువాడు గాక చంపబడువాడని వారు గ్రహించవలసిందిగా ఆయన ఉద్దేశమైయున్నది.

పైన మనం చదివిన దానంతటినిబట్టి యూదుల మెస్సీయ అనేవాడు రాజకీయంగా, ఏలాంటివాడైవుండాల్లో ప్రత్యేకంగా యేసు నాటికాలం గురించి మనం గ్రహించగలం. వాస్తవానికి తాను నిజమైన మెస్సీయనని యేసుకు బాగా తెలుసు. ఆయన "మనుష్య కుమారుడు" అని పిలిపించుకున్నప్పటికి పరోక్షంగా ఆయన మెస్సీయనని తాను ఎరిగివున్నాడు.

## దేవుని కుమారుడు

తాను ఏమైయున్నాడో అని పేతురును ప్రభువు అడిగినప్పుడు మత్తయి 16:16లో పేతురు యిచ్చిన జవాబునుబట్టి రెండు విధాలుగా (భావాన్ని) మనం గ్రహించగలం: "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను." ఇదేవిధముగా, యూదులు యేసును శిక్షించేటప్పుడు ప్రధాన యాజకుడు చెప్పిన విషయం కూడ దీన్ని స్పష్టంచేస్తుంది, "ప్రధాన యాజకుడు ఆయనను చూచి – నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను" (మత్తయి 26:63). ఈ రెండు సందర్భాలలోను యేసు జవాబు యిచ్చిన విధానం చూచినట్టయితే ఆయన మెస్సీయనని, మరియు ఆయన కుమారత్వాని స్పష్టంచేసుకుంటున్నాడు.

ఇంకొక అడుగు ముందుకు వెళ్ళదాము, మత్తయి 11:25–27లో:

> ఆ సమయమున యేసు చెప్పినదేమనగా – తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను. అవును తండ్రీ, ఈలాగు చేయుట నీ దృష్టికి అనుకూలమాయెను. సమస్తమును నా తండ్రిచేత నా కప్పగింపబడియున్నది. తండ్రి గాక యెవడును కుమారుని ఎరుగడు; కుమారుడు గాకను, కుమారుడెవనికి ఆయనను బయలుపరచ నుద్దేశించునో వాడు గాకను మరి ఎవడును తండ్రిని ఎరుగడు.

యేసు దేవున్ని "నా తండ్రి" అని పిలిచి దేవున్ని ప్రత్యక్షపరిచేవారిగా చెప్పుకున్నాడు, దీనికి సంబంధించిన వాక్య భాగం యోహాను 5:16–18. యేసు ఒక కుంటివాన్ని బాగుచేసిన ఆ దినం సబ్బాతు దినం, అందువల్ల అనేకుల యూదా అధికారులచేత శిక్షించబడినారు. అందుకు, యేసు యిప్పటి వరకు "నా తండ్రి పనిచేయుచున్నాడు, మరియు నేనును పని చేయుచున్నాను." ఇది ఆయన కుమారుడు అని పిలుచుకోవడానికి ఒక ఋజువు. యింకా ముందుకు చూస్తే యిది పూర్తిగా గ్రాహ్యం అవుతుంది:

> ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమేగాక, దేవుడు తన సొంత తండ్రిని అని చెప్పి, *తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను* గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నముచేసిరి (18 వచనం; నొక్కి చెప్పింది నాది).

యూదులు యేసు తాను దేవుని కుమారున్ని అని చెప్పుకుంటుంటే ఆయన నిజంగా "నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను" (యోహాను 10:30). యేసు మరియు దేవుడు (తండ్రి) యిద్దరు ఒకరేనని కొందరు తలుచుకొన్నది వాస్తవం కాదు గాని, వారిరువురు కూడ ఉద్దేశములో ఏకమై సమానులైయున్నారని యేసు చెప్పుకొంటున్నారు – ఒకరిని గురించి ఏమి సత్యమై ఉందో అదే మరొకరిని గురించి కూడ సత్యమైయుంది.

యేసు దేవుని కుమారుడని చెప్పుకుంటున్నాడు, అనగా దీని పూర్తి అర్థం ఏమిటి? "యేసు దేవుని కుమారుడు" అనేది ఈ రోజున క్రైస్తవ లోకం ఎంతో భక్తి విశ్వాసాలతో ఒప్పుకోనిది. అలాంటప్పుడు ఈ పదజాలాన్ని గూర్చి లోతైన భావం ఏమిటో మనం గ్రహించగల్గినామా! మరియు ఈ పదం గురించి యేసు యొక్క భావం ఏమిటి?

మొట్టమొదట్లో, యేసుకు దేవునికి ఎంతో అద్వితీయ సంబంధం ఉన్నట్టుగా తెలుపుతున్నది. ఈ విధంగా కొన్నిసార్లు ప్రజలు మరియు దేవదూతలు సహితం "దేవుని కుమారులు" అని బైబిల్లో పిలువబడ్డారు. అయితే యేసు అంతకంటే ఎక్కువ లోతైన భావాలు మాట్లాడుతున్నాడు. అలాంటప్పుడు ఆయన ప్రత్యర్థులు ఆయనపై మండిపడ్డారు. యోహాను 3:16లో, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ*కుమారునిగా* పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (నొక్కి చెప్పింది నాది). గ్రీకు పదం అయినటువంటి "అద్వితీయ కుమారుడు" (*monogenes*) అని అనగా "సాటిలేని," "ఏకైక" అనే అర్థం అయివున్నది. ఆయన కుమారుడు అని పిలిపించుకోవడం. దేవునితో తనకున్న అపారమైన ప్రత్యేకమైన బాంధవ్యాన్ని తెలుపుకోవడానికి అయున్నది.

రెండవదిగా, "దేవుని కుమారుడు" అనగా దేవునితో సమానమైన స్థాయి కల్గి ఉన్నాడని అర్థం యేసు తన స్వంత మాటలతో ("నేనును మరియు తండ్రియు ఏకమైయున్నాము") అని ఋజువు చేస్తున్నాడు. ఈ మాట వినువాళ్ళు కూడ (ఆయన దేవునితో సమానమైనవాడని గ్రహించడానికి) ఆస్కారమైనది. ఒక కుమారునిగా ఆయన చెప్పుతున్నాడంటే దైవత్వాన్ని కూడ కల్గివున్నాడని తెలుసుకుంటున్నాడు, "నేను దేవునికి ఎంతో సన్నిహితున్ని" అని యేసు చెప్తున్నాడు. కాని కేవలం "తండ్రికి నేను దగ్గరగా ఉన్నానని" యేసు చెప్పడం లేదు. "నేను, దేవుడు ఒకే స్వరూప స్వభావాన్ని (సారాన్ని) కలిగియున్నాం, మేము ఏకమై యున్నాము" అని యేసు చెప్పినట్టు ఉంది. అందువల్ల పాపాలు క్షమించడానికి యేసుకు పూర్తి అధికారం ఉన్నదని ఎందుకు చెప్పాడో వివరించవచ్చు (మార్కు 2:5-7). దీని మరో అర్థం ఏమిటంటే, ఒక రోజున ప్రతి ఒక్కరు కూడ ఆయన న్యాయ సింహాసనం ముందు నిలువవలసిందే అని అర్థమౌతుంది (మత్తయి 7:22, 23). మరియు యేసు తనకు యివ్వబడిన **ప్రభు** భక్తిని కోరుకున్నాడు (మత్తయి 10:32, 33).

మూడవదిగా, తాను దేవుని కుమారుడు అని చెప్పుకొన్న ప్రతిపాదన (మత్తయి 10:32, 33; లూకా 10:22). ఈ ప్రతిపాదన, 2 సమమూయేలు 7లో దేవుడు దావీదునకు ఒక "యిల్లు"ను కట్టించునని వాగ్దానం చేసినప్పుడు మాట్లాడిన "దావీదు కుమారుని" గురించిన వాగ్దానము ఖచ్చితంగా యేసును గురించే సూచిస్తుంది. మరియు దేవుడు యిలా అన్నాడు, "నేనతనికి తండ్రినై యుందును అతడు నాకు కుమారుడై యుందును" (2 సమూయేలు 7:14). ఇందువల్ల మెస్సీయ అనగా దేవుని కుమారుడు అనే అర్థం సరిపోతుంది.[2]

## యేసు తన గురించి చెప్పుకున్న మరికొన్ని ఋజువులు

ఇశ్రాయేలీయులకు మెస్సీయనని, మనుష్య కుమారుడనని, దేవుని కుమారుడనని యేసు చెప్పుకున్నాడు. ఆయన ఏమైయున్నాడని తలంచుకొన్నాడో అనే దాన్ని గురించి మరికొంత గ్రహించేలా ఆయన ఏమి చెప్పగలడు?

యేసు బోధల్లో ముఖ్యంగా యోహాను సువార్తలో ఒక ప్రత్యేకతను గమనిస్తున్నాము (5:19, 25; 6:26, 47, 53; 8:34, 58). ఆయన బోధలోని గంభీరమైన మాటలను "నిశ్చయముగా చెప్పుచున్నాను" అనే మాటలతో ప్రస్తావించారు (కొన్ని అనువాదాల్లో ఆమేన్ "ఆమేన్ నేను చెప్పునది ఏమనగా" అని ఉన్నది). ఈ మాటలన్నియు వాటిని చెప్పినవాని అధికారాన్ని గురించి, ఆయన స్వభావాన్ని గురించి స్పష్టంచేయడాన్ని మనం గ్రహించాలి. యేసు తన బోధల్లో తన యొక్క అధికారపూర్వకమైన మాటలను తెలియజేశాడు: ఆయన వేరేవారి మాటలు ప్రస్తావించటం లేదు; ఆయన తన "మాటల్ని ప్రస్తావించాడు." ఆయన ఏమైవున్నాడో అనేదాని గురించి చెప్పుకున్నప్పుడు అది వాస్తవం కానట్టయితే ఆయన ఎంతో భయంకరమైన గర్వ హృదయం కల్గిన వాడైవుంటాడు.

తర్వాత లూకా 6:1-5వరకు చూచినట్టయితే యేసు తాను ఏమైవున్నాడో అన్న మరో విషయాన్ని చూడగలం. ఒక రోజు యేసు ఆయన శిష్యులు కలిసి సబ్బాతు దినాన పంటచేనులలో బడి వెళ్ళుచుండిరి, ఆకలిగావున్న శిష్యులు కొన్ని కంకులను (తుంచుకొని తిన్నారు). ఆ సమయంలో ధర్మశాస్త్ర నిర్వహకులు అనబడిన పరిసయ్యులకు యిది ఒక "పని." ఆయన శిష్యులును మరియు ఆయనను విమర్శించిరి. ఈ సందర్భంలో యేసు రెండు

విధాలుగా వారికి ఉత్తరం యిచ్చాడు (1) వారికి లేఖన భాగాల విషయాల అనుభవంలేదని వ్యక్తం చేశాడు, మరియు పాత నిబంధన కాలంలో నోబులోని మందిరములో దావీదు అతని బలగం "చట్టవిరుద్ధంగా" ఎలా ప్రవర్తించారో దాన్ని ప్రస్తావించాడు. దావీదు రాజైన సౌలునుండి పారిపోయేటప్పుడు ఆయన ఎంతో పవిత్రమైన "సముఖపు రొట్టెలను" అనగా అర్పించబడినవాటిని తిన్నాడు. ఇది సబ్బాతును ఆచరించాలనే ఆజ్ఞను పాటించవలసిన దానికి బదులుగా దాన్ని ఉల్లంఘిచటం జరిగిందని వివరించడానికి మంచి హేతువు. (2) దేవదూషణ అని వినుపించులా యేసు వారికి ఏదో చెప్పారు: "మనుష్యకుమారుడు సబ్బాతుకు ప్రభువైయున్నాడు." ఇంకో విధంగా చెప్పాలంటే, ఇశ్రాయేలీయుల యొక్క అతి పరిశుద్ధ వ్యవస్థకు తాను అధికారియైయున్నాడు అన్నట్లు తెలుపుచున్నది. సబ్బాతు అనేది దైవ నిర్మిత వ్యవస్తగా దేవునిచే స్థాపించబడినది. అలాంటప్పుడు ఇది దైవత్వం యొక్క అర్హతను కలిగియున్నాడని చెప్పుకోవడంలో తప్పులేదని తెలుపుతుంది.

ఇదేవిధముగా, యేసు దేవాలయాన్ని "పరిశుభ్రం" చేయు కార్యములు, దానిమీద తనకు అధికారం గలదని ఋజువు పరచుకున్నాడు. ఈ పరిశుద్ధ మందిరాన్ని పరిశుభ్రం చేయడంకంటె ఆలయాన్ని మలినం చేసినవారిపై దేవుని తీర్పు దిగివస్తుందని శాసించాడు. యిక్కడ శాస్త్రులు, పరిసయ్యులు, యాజకులు, పెద్దలు ఆయనను ఈ విధంగా ప్రశ్నించడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు, "నీవు ఏ అధికారమువలన ఈ కార్యము చేయుచున్నావో, యీ అధికారము నీ కెవడు ఇచ్చెనో మాతో చెప్పుమని ఆయనను అడిగిరి" (లూకా 20:2). ఇక్కడ ఈయన దైవాధికారంతో వ్యవహరిస్తున్నాడు అని గ్రహించిన కొద్దిమంది మాత్రమే అలా చేయటానికి మానుకున్నారు.

చివరిగా మనము ఒక ఉదాహరణను పరిశీలిద్దాం. యోహాను 8వ అధ్యాయంలో యూదులు ఆయనను దయ్యము పట్టినవాడు, సమరయుడని నిందించారు (8:48), అందుకు ఆయన వారిని వారి తండ్రియైన అపవాది స్వభావమును బట్టి నడుచుకొంటున్నారని అన్నాడు. చివరిగా, "అబ్రాహాముతో ఉన్న" వారి సంబంధమును ఆధారము చేసుకొని వాదించారు (8:53). యేసు కూడ యిలా ఉత్తరం యిచ్చాడు, "మీ తండ్రియైన అబ్రాహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను; అది చూచి సంతోషించెను అనెను" (8:56). ఇది యొక ఆశ్చర్యకరమైన ప్రశ్నకు దారితీస్తుంది: "... నీవు యాభై సంవత్సరాలు కూడ నిండనివాడవి అబ్రాహామును ఎలా చూచావు?" అందుకు యేసు, "అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా ["ఆమేన్, ఆమేన్"] చెప్పుచున్నాననెను" (8:58). ఆ మాటలకు ఆయనను రాళ్ళతో కొట్టుటకు వడికట్టారు. యిక్కడ మనం రెండు ప్రాముఖ్యమైన విషయాలను గమనించాలి. (1) నిజానికి యేసు దైవత్వాన్ని తెలుపుతూ, అబ్రాహాము కంటె ముందే ఉన్నానని చెప్పుకొన్నాడు. (2) ఆయన తన మాటలను *ego eimi*: "నేను" అనే పదజాలంతో ముగిస్తున్నాడు. ఎవరైన లేఖన భాగాలు తెలిసిన యూదులైవుంటే వారు, దేవుడు మోషేతో మాట్లాడుచున్న పొదవద్ద చెప్పిన మాటలు ఇవేనని వారు గ్రహించడం జరిగింది (నిర్గమకాండము 3). మోషే తనను ఏ **ప్రభువు** తన అధికారంతో పంపుచున్నాడో తాను ఫరోవద్దకు వెళ్ళి ఇశ్రాయేలీయులను విడుదల చేయమని అడగమనుచున్న వ్యక్తి ఎవరో అతని అడిగినప్పుడు దేవుడు దానికి జవాబు యిస్తూ: ... నీవు ఇశ్రాయేలీయులతో ఈ విధంగా చెప్పాలి, **నేను** నిన్ను పంపియున్నానని చెప్పవలెను." యిక్కడ "నేను" అనేది, నిబంధన

నామంగా స్థిరపరచుట ద్వారా ఆయన ప్రజలకు ఆవిధంగా వ్యక్తపరచుకున్నాడు. కాబట్టి యూదులు, "నేను," అనే పదాలను బట్టి ఆయనను రాళ్ళతో కొట్టవలెనని ఆలోచించడంలో ఏలాంటి సందేహం లేదు. ఇది ఒక గొప్ప సత్యమైవుండాలి, లేదా గొప్ప దూషణ అయిన అయ్యివుండాలి.

**ముగింపు**

"యేసు తాను ఏమైవున్నానని చెప్పుకున్నాడు?" ఇది బహుశ మనకు ఎంతో సులువైన ప్రశ్నగా ఉండవచ్చు గాని దానికొక క్లిష్టమైన జవాబువున్నది. యేసు తాను మెస్సీయనైయున్నానని నిశ్చయత కల్గివున్నాడు. తర్వాత అపొక్లప్టిక్ ప్రమాణంలో మనుష్య కుమారునిగా, దేవుని స్వంత కుమారునిగా ఉన్నాడు. ఎవరైతే, ఈ సత్యాలను నమ్మరో, ఈ సత్యాన్ని మాత్రం అంగీకరించి తీరాలి. అందుకు గల బలమైన కారణాలుకూడ ఉన్నాయి. అలాంటప్పుడు ఒక ప్రశ్నకు జవాబుదారులమైవుండాలి! అదేమనగా, యేసు ప్రభువు తన శిష్యులను అడిగిన ప్రశ్న గుర్తుకు వస్తుంది: *మీరైతే* "నేను ఎవడనని చెప్పుకొనుచున్నారు?" (మత్తయి 16:15).

---

సూచనలు

[1]R. W. Funk, *Honest to Jesus* (San Franciso: HarperSanFrancisco, 1996). 300. A critique of this approach appears in James D. G. Dunn. *A New Perspective on Jesus: What the Quest for the Historical Jesus Missed* (Grand Rapids, Mich.: Baker Academic, 2005), 21-22. [2]క్రొత్త నిబంధనలో యేసుకు ఉపయోగించిన అనేక నామములు యిందులో యివ్వ బడింది. Craig A. Evans, *Fabricating Jesus: How Modern Scholars Distort the Gospels* (Downers Grove, Ill.: InterVarsity Press, 2006), 191-93.